“మీ ఆచరణలలో ఉత్తమమైన దాని గురించి నేను మీకు తెలుపనా? అవి మీ ప్రభువు వద్ద పరిశుద్ధమైనది; అది మీ స్థానములను ఉన్నతము చేయునటువంటిది

అబూ అద్’దర్దా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీ ఆచరణలలో ఉత్తమమైన దాని గురించి నేను మీకు తెలుపనా? అవి మీ ప్రభువు వద్ద పరిశుద్ధమైనది; అది మీ స్థానములను ఉన్నతము చేయునటువంటిది; (అల్లాహ్
మార్గములో) బంగారము మరియు వెండి ఖర్చుచేయుట కంటే ఉత్తమమైనది; మరియు మీరు మీ శత్రువులను ఎదుర్కొన్నపుడు వారి మెడలపై మీరు దాడి చేయడం, మరియు వారు మీ మెడలపై
దాడి చేయడం కంటే కూడా ఇది మీకు శ్రేష్ఠమైనది”; దానికి వారు “తప్పకుండా తెలియజేయండి
ఓ ప్రవక్తా!” అన్నారు. అపుడు ఆయన “సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క స్మరణ చేయుట (ఆయనను స్మరించుట, జిక్ర్ చేయుట)” అన్నారు. [దృఢమైనది]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలను ఇలా అడిగారు: “సర్వలోకాల సార్వభౌముడు, సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ వద్ద - మీ ఆచరణలలో అత్యంత ఉత్తమమైనది, మహా గౌరవనీయమైనది, పుణ్యఫలమును అత్యంత ఎక్కువగా వృద్ధి చెందించునది; పరిశుద్ధమైనది, మరియు కల్మశం లేనిది అయిన ఆచరణ ఏమిటో మీకు తెలుపనా (మీకు బోధించనా)?” (మీకు తెలుపనా) స్వర్గములో మీ స్థానాలను ఉన్నతం చేసే ఆచరణ ఏమిటో? (మీకు తెలుపనా) బంగారము మరియు వెండి దానము చేయుట కంటే ఉత్తమ ఆచరణ ఏమిటో? మరియు (మీకు తెలుపనా) యుద్ధభూమిలో అవిశ్వాసులను ఎదుర్కొన్నపుడు మీరు వారి మెడలు నరకడం లేక వారు మీ మెడలు నరకడం కంటే ఉత్తమ ఆచరణ ఏమిటో? అది విని సహాబాలు “తప్పనిసరిగా చెప్పండి, ఓ ప్రవక్తా!” అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “అన్ని వేళలలో, అన్ని విధానాలలో, అన్ని పరిస్థితులలో అల్లాహ్ యొక్క ధ్యానం చేయుట, ఆయనను స్మరించుట (అల్లాహ్ యొక్క జిక్ర్ చేయుట)” అన్నారు.

https://sunnah.global/hadeeth/te/show/3575